# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 273 | వరంగల్ | ఆదివారం, 02 ఆగస్టు 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






## స్వాతంత్ర్య వేడుకలను

# ఘనంగా నిర్వహించాలి

- **వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**పాలకుర్తి వాణి, జనగామ :** ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 15న జరుపుకొనే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ లో చేపట్టనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల తరపున స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు స్వాతంత్ర్య దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా కలిసి తయారు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యా శాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలతో చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని, స్టేజ్ అలంకరణ, పూలమొక్కల ఏర్పాటు, తివాచీలను, బ్యారికేడ్ లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో రవి కిరణ్, సిపిఓ చినకోట్యా నాయక్, విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాకు విచ్చేసిన హైకోర్టు జడ్జి

- **పోలీసుల గౌరవ వందనం స్వీకరణ**

**జనగామ, పాలకుర్తి వాణి :** హైకోర్టు, అడ్మినిస్ట్రేషన్, జనగామ జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జీ సురేపల్లి నందా శనివారం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు నిర్వహించిన గౌరవ వందనాన్ని హైకోర్టు జడ్జీ స్వీకరించారు. ఈ నేపథ్యంలో పోలీసు కమిషనర్ (సీపీ) శ్వేత, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ మర్యాదపూర్వకంగా హైకోర్టు జడ్జీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో న్యాయ శాఖ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.



## అవయవ దానం.. అత్యున్నతమైన దానం

**డాక్టర్ పరికిపండ్ల అశోక్**




**పాలకుర్తి వాణి, జనగామ :** అన్ని దానాల్లో కెల్లా అవయవ దానం అత్యున్నతమైన దని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానం తో అంధుల్లో వెలుగులు, అవయవ దానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగపడ వచ్చునని, ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలనీ తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల పిలుపునిచ్చారు. జనగామ లోని ప్రనామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ సామాజికవేత్త డే కేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్నా పరశురాములు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరికిపండ్ల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంత వరకు ప్రపంచాన్ని చూడలేక, నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మోహన కృష్ణ భార్గవ, వయోవృద్ధుల సెంటర్ సభ్యులు లగిశెట్టి శంకర్ లింగం, మంగ బిక్షపతి, బాలరాజు, శంకరయ్య పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి అభివృద్ధికి సహకరించాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సీసీ , ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులకు దాతలు ముందుకు వచ్చారు. ఈ అభివృద్ధి కార్యక్రమం మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో చేపడుతున్నది. ఈ నిర్మాణ పనులకు పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ కాటబత్తిని రమేష్ కుమారుడు సూర్య తన వంతు ఆర్థిక సహకారం అందిస్తూ సీసీ ప్లాట్ ఫామ్ ఏర్పాటుకు సహకరించారు . వారి సేవాభావాన్ని గ్రామ ప్రజలు, ఆలయ భక్తులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ మాట్లాడుతూ, పోచమ్మ గుడి అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. శ్రావణమాసంలో పోచమ్మ పండుగ ఉన్నందున గుడిలో గుడి ముందు గ్రానైట్ వేయడానికి ఎవరైనా దాత ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్,వార్డు సభ్యులు కమ్మగాని సుధాకర్ గౌడ్, మామిండ్ల కవిత శోభన్ బాబు, దాసరి అనూష మధు ,జలగం మమత నరేష్, వెలమ కంటి స్వప్న సతీష్, కాటబత్తిని సోమేశ్వర్, దూసరి ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది గాదపాక పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలుగా ముందుకొచ్చిన వారి కుటుంబాన్ని పాలకుర్తి గ్రామపంచాయతీ పాలకవర్గం అభినందించారు.

## రంగు వినోదకు నివాళులు



**పాలకుర్తి వాణి, పెద్ద వంగర :** పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరిపెల్లి గ్రామ సర్పంచ్ రంగు మురళి గౌడ్ తల్లి రంగు వినోద మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ,పాలకుర్తి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ ,ST సెల్ పాలకుర్తి మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్ ,SC సెల్ జనగాం జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్ , జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండీ మాదర్, పెద్దవంగర యువజన అధ్యక్షులు బీసు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341